తెలంగాణ బిసి మహాసభ ఉపాధ్యక్షుడిగా సుధాకర్‌రావు

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 3,ప్రభాతవార్త: తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా మచ్చ సుధాకర్‌రావును ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగె రంగారెడ్డి జిల్లా సుంయుక్త కార్యదర్శిగా బుడ్డ నర్సింహులును నియవమించినట్లు ఆయన పెర్కొన్నారు. నియామకపు పత్రాలను రాష్ట్ర అధ్య క్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, మాధావచారి, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న సుధాకర్‌రావు

కమ్మసేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 3 : షాద్‌నగర్ డివిజన్ కమ్మ సేవా సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, కమ్మ సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అరికెపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మకులంలో అందరు ఐక్యతతో ముందుకు పోవాలని, ఇతర కులాలను గౌరవించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవచారి, మండల రవి, కమ్మసేవా సమితి షాద్‌నగర్ అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్ రావు, సలహాదారులు బందారుపల్లి నాగేశ్వర్ రావు, గూదె వసంత రావు, మండల మురళీధర్ రావు, యడ్ల శ్రీను, పాతూరి సత్యనారాయణ, యర్రయ్య, హరికృష్ణ, శేషు, మలినేని సాంబశివ రావు, ఆలూరి శ్రీను, గూదె మనీష్, నువ్వుల నాగేశ్వర్ రావు, ప్రభాకర్, కట్ట హరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

టిపిసిసి అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

పిసిసి అధ్యక్షుడిని కలిసిన గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్

షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టిపిసిసి అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రఘువీరారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ సభ్యులు ఓం ప్రకాష్ రెడ్డి, ముంగి రఘుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆక్రమణల చెరనుంచి అటవీ భూములను కాపాడాలి

-జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్

వికారాబాద్,జనవరి 3, ప్రభాతవార్త: అటవీ భూముల సంరక్షణలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తెలిపారు. శుక్రవారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్నటువంటి పంట పొలాల్లోని వ్యర్థాలను రైతులు కాలుస్తున్న సందర్భంలో ఆ నిప్పు అడవిలో పడి అడవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు సంబంధిత రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అటవీ భూముల సంరక్షణలో అందరూ అప్రమత్తంగా ఉంటూ అటవీ భూములు ఆక్రమణలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పనులు, ప ఎల పురోగతిని సమీక్షించారు. 2025 వ సంవత్సరంలో చేయవలసిన హరితహారం గురించి, నర్సరీలు నిర్వహణ గురించి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అటవీశాఖ రేంజ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి



కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర,జనవరి3,ప్రభాతవార్త: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7వ వార్డులోని పలు కాలనీలలో సీసీ రోడ్డు,కాంపౌండ్‌వాల్,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసామని చెప్పారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనవాస్,6వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీత్క రాకకు ఏర్పాట్లు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 3 : షాద్‌నగర్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రవాణా రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టేందుకు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ రోజుకు 19 గంటలు కష్టపడుతూ ప్రత్యేక కృషి చేస్తున్నారని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘులు అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్ మండలాల్లో గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యటించనున్నట్లు తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపురం గ్రామంలో రూ.8 కోట్ల నిధులతో కమ్మదనం నుండి మధురాపురం, శేరిగూడ వరకు బీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో రూ.35 లక్షలతో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభిస్తారని, రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చేగూరు నుండి సింబాయిసిస్ కళాశాల వరకు రూ.7 కోట్ల నిధులతో బీటీ రోడ్డు కోసం శంకుస్థాపన కార్యక్రమంలు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్, అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, వారి జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహి ళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగు తారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీ య కుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబా యి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని విషయాల్లో వివ క్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉం దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఇఓ రేణుకాదేవి, డీపీఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్‌ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్‌లు పాల్గొన్నారు.

వసతిగృహాలను తనిఖీ చేసిన కలెక్టర్

కొడంగల్ రూరల్, జనవరి 3 ప్రభాతవార్త కొడంగల్ మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలతోపాటు సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని, బియ్యంను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్‌టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి త్రాగు నీరును ఇవ్వాలని సూచించారు. వసతి గృహాలకు కూడా హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్స్ ను సరఫరా చేయాలని ఎంఈఓ కు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతిగృహం పరిసరాలలో నిలిచిపోయిన మురుగు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికి చేర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఏఇ రాకేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమరాజ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు వరలక్ష్మీ, నారాయణ, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.2వేల కోట్లు : కలెక్టర్

కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త కొడంగల్ నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణాలకు రూ.2వేల కోట్లు మంజూరీ చేయడం జరిగిందని మంజూరైన నిధులతో ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రోడ్ల పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్,రోడ్లు భవనాల శాఖల అద్వర్యంలో రోడ్ల నిర్మాణలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతోజిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణాల కోసం రూ.2వేల కోట్లు మంజూరీ చేయడం జరిగిందన్నారు.రోడ్లు వేసే క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలకు ఎటువంటి అటంకం కలుగకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్థంబాలను ముందస్తుగానే తొలగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇసిస్టెంట్ కలెక్టర్ ఉమా హరతి,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,పంచాయతీరాజర్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సంజీవరెడ్డి,పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ నీలవతి,మిషన్ భగీరథ ఈఈ చల్మారెడ్డి,ఇడబ్ల్యుఐడిసి ఈఈ రాంకుమార్,ఇంజనీరింగ్ విభాగం డీఈ,ఈఈలు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తాం

మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సులోచన

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన సిబ్బందికి ఆదేశాలు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 3 : రైతన్నలను ఎవరు కూడా ఇబ్బందులకు గురి చేయకూడదని, ఆరుగాలం శ్రమించి కష్టించి తీసుకువచ్చిన ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్‌లు మార్కెట్ యార్డులో పర్యటించి వర్షాకాలంలో షెడ్లు లేక ధాన్యం తడిసి రైతన్నలు ఇబ్బందులు పడుతున్న దుస్థితిని పరిశీలించారు. వర్షాకాలంలో ధాన్యం తడినిపోకుండా ఎక్కడెక్కడ షెడ్లు అవసరమో వాటిని పరిశీలించారు. కవర్ షెడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణ, మార్కెట్‌లో పాత బిల్డింగ్‌కు మరమ్మతులు, షాపుల మెయింటెనెన్స్, బోరు మోటారు, విద్యుత్ టవర్ల విద్యుత్ దీపాలు, అదేవిధంగా అదనంగా పది షాపుల నిర్మాణం లాంటి ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా రైతులతో మా ట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించాలని, బయట నుండి వస్తున్న మురుగునీరు బయటకు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో మరుగుదొడ్లు, మూత్రశాలలకు నీటి సమస్య ఉందని గుర్తించి బోరు మోటారు మంజూరు కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. మార్కెట్‌లో ఉన్న వరి, మొక్కజొన్న, కందులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎనిఆవస్, రంగారెడ్డి జిల్లా మార్కెటింగ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులకు ఎంవీఫౌండేషన్ విముక్తి !

నాడు బాల కార్మికులే నేడు ప్రభుత్వపైవేటు ఉద్యోగులు

నవాబుపేట జనవరి 3,ప్రభాతవార్త : బాల కార్మికుల విముక్తి, బాల్య వివాహాల నిర్మూలనపై గళమెత్తిన మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ సాధారణ సంస్థగా అవతరించి అంతర్జాతీయ స్థాయికి చేరింది. శంకర్‌పల్లి మండలం జన్వాడలో బాల కార్మికుల నిర్మూలన కోసం తొలి అడుగులు వేసింది. మండలంలో వందలాది మంది బాల కార్మికులను గుర్తించి పశువులు కాసే పిల్లలను పాఠశాలవైపు మళ్లించిన ఘనత ఎంవీఎఫ్‌కు దక్కుతోంది. ఆనాటి బాలకార్మికులు బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమం చేసుకుని నేడు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి మెగసేసె అవార్డు గ్రహిత డాక్టర్ శాంత సిన్హాను, పలువురు వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. బాల కార్మిక వ్యవస్థ వేళ్లూనుకున్న సొసైటీలో యజమానులకు మెప్పించి బాలకార్మికులకు విముక్తి కలిగించేందుకు వాలంటీర్లు బెదిరింపులకు, అవమానాలను భరించి బాలకార్మికులను పునరావాస కేంద్రాలకు తరలించి విద్యాబుద్ధులు నేర్పించారు. అయితే నేటికి బాల్యవివాహాలు అక్కడ నిర్వహిస్తూ దొరికిపోతున్న తీరుకూడా లేకపోలేదు. ఈ క్రమంలో నేటికి బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని పరిశీలకులు చెపుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన బాలకార్మికులు కూడా వలస కూలీల కుటుంబాల్లో దర్శనమిస్తున్నారు. పొట్ట కూటికోసం వలసలు వస్తున్న వారి పిల్లలు చదువుకు దూరమవుతున్న నేపథ్యంలో వలస వచ్చిన వారి పిల్లలకు చదువు అవసరంఎంతైనా ఉంది. వారు బాలకార్మికులుగా మారకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సన్మానం పొందుతున్న మెగసేసె అవార్డు గ్రహిత, వాలంటీర్లు (ఫైల్)

ఎంవీఎఫ్ జీవితాన్ని ఇచ్చింది పూలపల్లి యాదయ్య, కానిస్టేబుల్

199లో బాల కార్మిక పునరావాస కేంద్రంలో చేరి చదువుకున్నాను. శ్రమకోర్చి చదువుకున్నందుకు ప్రభుత్వ ఉద్యోగం సాధించాను. ప్రస్తుతం పోలీసు ఉద్యోగం చేస్తున్నాను. సంస్థలేకుంటే చదువుకు దూరమై ఏమైపోయెవారమొ. నాలాంటి ఎందరికో అందమైన జీవితాలను ప్రసాధించిన ఘనత ఎంవిఎఫ్‌కు దక్కుతోంది. సంస్థలో పనిచేసిన వాలంటీర్లు అన్నివారై మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. సంస్థతో పాటు విద్యాబుద్ధులు నేర్పిర వారందరికీ రుణపడిఉంటాం.

వీర్లపల్లి నుండి చేగూరు వెళ్లే రోడ్డు దుస్థితి

చేగూరు రహదారికి మహర్దశ

- నేడు భూమి పూజ చేయనున్న మంత్రి సీతక్క
- రూ.26 కోట్ల 4 లక్షల నిధుల మంజూరు

నందిగామ జనవరి 3 ప్రభాతవార్త చేగూర్‌కు మహర్దశ వచ్చింది. ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం సుమారు రూ.26 కోట్లు 4 లక్షలు ఖర్చు చేయనుంది. దీంతో చేగూర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల రూపురేఖలు మారనుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన పంచాయతీరాజ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఫరూక్నగర్ నుండి వీర్లపల్లి మీదుగా చేగూరు బిటి రహదారికి రూ.19 కోట్ల నాలుగు లక్షల నిధులు, చేగూరు నుండి సింబాసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వరకు రూ.7 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన, అప్పారెడ్డిగూడ లో 23 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ నందిగామ మండల రూపు రేఖలు మార్చడం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. చేగూరు రోడ్డు నిర్మాణం పూర్తయితే చర్ల అంతిరెడ్డి గూడ, వీర్లపల్లి, వెంకమ్మగూడ, చేగూరు మీదుగా వెళ్లే ఎన్నో గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలిగి రాకపోకలు సాఫీగా సాగుతాయన్నారు. గత పది ఏళ్లుగా ఈ సమస్యను గత పాలకుల దృష్టికి తెచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో మంత్రి సీతక్క న్యూ ఇయర్ లో చేగూర్ రహదారికి శంకుస్థాపన చేయడం ప్రగతికి నాంది పలకడమే నన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

పరిగి జనవరి 3,ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా, పరిగి మండలంలోని బీసీ బాలుర వసతిగృహం, ప్రభుత్వ గిరిజన వసతి గృహం, ఫ్రీ, పోస్ట్ మెట్రిక్ బాలురు వసతి గృహం, తుంకుల గడ్డలోని గిరిజన బాలికల వసతి గృ హాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సరుకులను కలెక్టర్ పరిశీలించి, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూ చించారు.. విద్యార్థులకు అందించే త్రాగునీటి నాణ్యతను హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించాలన్నారు.. వసతి గృహాల మరమ్మత్తు పనులు చేయించేందుకు ప్రతిపాదనలు వస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్‌తో కూడిన పెయింటింగ్ వేయించాలని, సంక్షేమ వసతి గృహాలకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.జిల్లా కలెక్టర్‌తో పాటు తహసిల్దార్ ఆనందరావు, వసతి గృహాల సంక్షేమ అధికారులు బసప్ప, రవీందర్, శంకర్‌తోపాటు అధికారులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కీలకం

బీజేపీ ప్రధాన కార్యదర్శి గట్టు శివలింగం

నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కొత్తూర్, జనవరి 3, ప్రభాతవార్త : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కొత్తూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గట్టు శివలింగం అన్నారు. కొత్తూర్ మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ ప్రధాన కార్యదర్శి శివలింగం ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ కమిటీలు నియమించారు. సిద్దాపూర్ గ్రామ పరిధిలో గల పులిచర్లకుంట తండాలలో 3బూత్ కమిటీ వేయడం జరిగింది. ఈకమిటీలో శ్రీకాంత్‌నాయక్‌ని అధ్యక్షునిగా, హన్మంత్‌నాయక్‌ని ప్రధాన కార్యదర్శిగా నియమించారు. మక్తగూడ గ్రామంలో 38బూత్ కమిటీ అధ్యక్షునిగా శేఖర్‌గౌడ్, జనరల్ సెక్రటరీగా తరణ్‌ని నియమించారు. కమిటీ సభ్యులుగా బాలరాజు, లింగం, అభిలాష్, శివశంకర్, వెంకటేష్ నియమించారు. సిద్దాపూర్ గ్రామంలో గల వైఎం తండాలలో బీజేపీ నూతన బూత్ 3ఏ కమిటీ వేయడం జరిగింది. జైపాల్‌నాయక్‌ని అధ్యక్షునిగా, మహేష్‌నాయక్‌ని ప్రధాన కార్యదర్శిగా శక్తి కేంద్ర సహాయం ఇంచార్జీ బీజేవైఎం కొత్తూర్ మండల అధ్యక్షులు శ్రీశైలం, కొత్తూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి జోలు కుమార్, శక్తి కేంద్ర సహాయ ఇంచార్జీ బీజేవైం కొత్తూర్ మండల అధ్యక్షులు శ్రీశైలం, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, అత్తాపూర్ మహేందర్‌రెడ్డి, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, నవీన్, పార్టీ నాయకులు ఉన్నారు.

వీఆర్‌ఏ వారసులకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

వికారాబాద్ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త : జీవో 81 ప్రకారం మిగిలిన 3797 మంది 61 సంవత్సరాలు వయసు పైబడిన వీఆర్‌ఏ వారసులకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ పేర్కొన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డికి, నోడల్ ఆఫీసర్ దివ్యకు శుక్రవారం శాంతియుతంగా ప్రజాభవన్ లో కలిసి వినతి పత్రం ఇచ్చామని వీఆర్‌ఏ జేఏసీ సంఘం తెలిపింది. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి విఎల్‌ఓ. నియామకాలలో కూడా జీవో 81, 85 ప్రకారం 61 సంవత్సరాల వయసు పైబడిన వీఆర్‌ఏ వారసులకు ఆర్డర్స్ ఇవ్వాలని వారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ వంగూరి రాములు, వీఆర్‌ఏ జేఏసీ కన్వీనర్, రాష్ట్ర, జ

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

సిఎంసహాయనిధి చెక్కు అందజేస్తున్న అశోక్ కుమార్,తదితరులు

చౌడపూర్ జనవరి 3 ప్రభాతవార్త : చౌడపూం మండల పరిధిలోగల మరికల్ గ్రామంలో పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్ అందజేశారు.సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని , ఆపదలో ఉన్న వారికి అండగా ప్రభుత్వం సిఎం సహాయ నిధి నుండి ఆర్థికసహాయం అందిస్తామని మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు. మరికల్ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు బండారు శ్రీశైలమ్మ కు చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి., సత్య కుమార్., చారి .కిషన్ నాయక్, రాజు.రాములు పాల్గొన్నారు.

ప్రాంతీయ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

సమావేశంలో పాల్గొన్న బిజెపి నేతలు

చౌడాపూర్ జనవరి 3 ప్రభాతవార్త : బీజేపీ మండల నూతన అధ్యక్షుల ఎన్నికల అభిప్రాయ సేకరణ సమావేశంలో భాగంగా చౌడాపూర్ మండల బిజెపి అధ్యక్షులు బందయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా చౌడాపూర్ మండల ఎన్నికల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి , వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , అబ్జర్వర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ పాల్గొన్నారు.స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటేందుకు మండల, గ్రామ బిజెపి నాయకుల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండల, గ్రామస్థాయి నాయకుల నుండి పలు అంశాలపై చర్చించి అభిప్రాయ సేకరణలు సేకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్, రామాంజనేయులు. ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాసయ్య., మర్కల్ మల్లేశం, కొత్తపల్లి రామచంద్రయ్య. ఆంజనేయులు, అశోక్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు పాండు నాయక్, అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి అన్ని విధాల కృషి

మేడ్చల్ మున్సిపల్ 23 వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్

మేడ్చల్ మున్సిపల్ 23వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

మేడ్చల్,జనవరి 3 ప్రభాతవార్త : మున్సిపాలిటీలోని 23 వ వార్డును అన్ని విదాల అభివృద్ధి చేపడుతున్నామని ఆ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ అన్నాడు. వార్డు పరిధిలోని బస్తీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేశానని, వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపాడు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నాడు. వార్డును అన్ని విదాల అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ అర్చన సందీప్ గౌడ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, సందీప్ గౌడ్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మహేశ్‌గౌడ్

సీఎం రేవంత్‌రెడ్డితో మహేశ్‌గౌడ్ తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, గృహజ్యోతి, రైతు ఋణమాఫీ, ఇందిరమ్మ పథకాలపై చర్చించి అర్హులకు పథకాలు చేరేవిధంగా కార్యకర్తలు చొరవ చూపాలని సీఎం సూచించినట్లు తెలిపారు. ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్ ఉన్నారు.

మంజూరైన రూ.10 కోట్ల నిధులు విడుదల చేయాలి

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధికి మంజూరు చేసిన రూ.10 కోట్ల నిధులను విడుదల చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ గురువారం రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాలశాఖ-జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసానికి వెళ్లిన చైర్‌పర్సన్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 కోట్లతో గణతంత్ర దినోత్సవం లోగా అభివృద్ధి పనులు చేపడుతామని విడుదల చేయించాలని, ఆర్‌ఓబీ పనులు పూర్తి చేయాలని కోరగా మంత్రి స్పందించి మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌కు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌పొట్రులకు పోన్ చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రికి ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆత్మీయ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ

ములుగు, జనవరి 3 (ప్రభాతవార్త): మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీ ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకుడు కొమ్ము నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది.

సావిత్రిబాయిపూలే సేవలు చిరస్మరణీయం

ఘట్‌కేసర్‌లో సావిత్రీ బాయిపూలే జయంతీ కార్యక్రమం

ఘట్‌కేసర్,జనవరి3, ప్రభాతవార్త: దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే ఆశయస్ఫూర్తితో సామాజోద్యమాలు నిర్మించాలని సీఐటీయూ నాయకులు చింతల యాదయ్య, ఎన్.సబితలు పిలుపునిచ్చారు.ఘట్‌కేసర్‌లో శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా, ఎన్‌పిఆర్‌డి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పూలే జయంతిని జరిపారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి ఘనంగానివాళులు అర్పించారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడంహర్షణీయమనిపేర్కొన్నారు.సమాజంలో అసమానతల నిర్మూలనకు, బాలికా విద్య ప్రోత్సాహానికి, సామాజిక ఉద్యమాలు నిర్వహించిన ఏకైక మహిళా సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలోఐద్వామండలకార్యదర్శి సిహెచ్. అరుణ, కె.అలివేల, బి.సునీత, ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకు శ్రీకాంత్, కడమంచి యాదగిరి, ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు కొయ్యడ చంద్రమోహన్, బూడిద స్వామి, గడీల జయంత్‌రెడ్డి, కెవిపిఎస్ నాయకులు కడమంచి రమేశ్, పర్నాటి ఆనంద్, కొరికంటి హనుమంతు, కప్పల శోభపాల్గొన్నారు.

విజ్ఞానపు ఆశాజ్యోతీ సావిత్రాబాయిపూలే

పూడూరు,జనవరి 3, ప్రభాతవార్త : విజ్ఞానపు ఆశాజ్యోతీ సావిత్రాబాయిపూలే అని కడ్మూరు జిల్లా,మండల పరిషత్తు ప్రధానోపాధ్యాయులు మోసెస్,మధు అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతీ సందర్భంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని కడుమూరుగ్రామజిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి మహిళా ప్రాముఖ్యత ఎంతో ఉందని,అలాంటి విద్యావంతురాలైన

సావిత్రీ బాయిపూలే జయంతీ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయునిలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

మహిళా ఉండడంవల్ల సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని వివరించారు.గతంలో మహిళలపట్ల చిన్నచూపు చూసే రోజుల్లో సావిత్రీబాయిపూలే మహిళా చైతన్యంకోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా సావిత్రీబాయిపూలే తనభర్త జ్యోతీరావుపూల్యే అండతో విద్యను బోధించేందుకుముందుకువచ్చిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి,ఉపాధ్యాయులు రాంప్రసాద్, హరీష్, రాజు, సుభానయ్య,షఫి,అనూష,స్వాతి,జ్ఞానేశ్వరి ,పంచాయతి కార్యదర్శి వెంకట్‌రెడ్డి,నాయకులు రాజు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు రెవెన్యూ సిబ్బంది చేయూత

-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి పుస్తకాలు దుప్పట్లు అందజేత
-ట్రెసా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ వెల్లడి

చేవెళ్ళ, జనవరి 3, ప్రభాతవార్త: జిల్లాలోని నిరుపేద విద్యార్దులకు జిల్లా రెవెన్యూ సిబ్బంది చేయూతనందిస్తామని ట్రెసా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి రెవెన్యూ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారయణరెడ్డికి జిల్లాలోని నిరుపేద విద్యార్దులకు అందించేందుకు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో 200 నోట్ పుస్తకాలు, 200 బ్లాంకెట్స్‌లను అందజేశారు. అ సందర్భంగా ట్రెసా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని పేద విద్యార్దులకు హాస్టల్‌లో ఉండి విద్యసభ్యసిస్తున్నారని, చలి ఎక్కువగా ఉండటంతో వారికి దుప్పట్లను పంపిణీ చేసి తమ వంతు సహాయం చేస్తున్నామన్నారు. మానవతా దృక్పదంతో రెవెన్యూ ఉద్యోగులు నిరుపేదలకు పుస్తకాలు, దుప్పట్లు అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ నారయణరెడ్డి కోనియాడారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ

పేద విద్యార్దులకు దుప్పట్లు,పుస్తకాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేస్తున్న ట్రెసారాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్

సంగీత, ట్రెసా రాష్ట్ర సంయుక్త కార్యదర్శుల పార్థసారధీ, వాణిరెడ్డి,రాష్ట్ర నాయకులు బోయిని క్రిష్ణా,బొమ్మ రాములు, కలెక్టరేట్ ఎఒ సునీల్, జిల్లా తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

కీసర,జనవరి3,ప్రభాతవార్తః నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7వ వార్డులోని పలు కాలనీలలో సీసీ రోడ్డు, కాంపౌండ్‌వాల్,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసామని చెప్పారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనవాస్,6వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి,7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు,కాలనీవాసులుపాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాసన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మన్యే సుబ్రహ్మణ్యం సేవలు మరువలేనివి

కీసర,జనవరి3,ప్రభాతవార్తః మన్యే సుబ్రహ్మణ్యం సేవలు మరువలేనివని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం నాగారంలోని ఎంవైఆర్‌లో చర్లపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్యే సుబ్రహ్మణ్యం సంతాప సభకు హజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం ఎంతో మంది నిరుపేదలను అదుకున్నారని అన్నారు.ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇచ్చి వారికి ఉపాధిని చూపించారన్నారు.గ్రామ పంచాయతీలకు ట్రక్టర్లను,చెత్త బండీలను ఇప్పించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైరనమన్ కౌకుట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి,దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు,టిడిపి జిల్లా అధ్యక్షులు కందికంటి అశోక్‌కుమార్,మండట టిడిపి అధ్యక్షులు సుంకరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్నే సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

కాంగ్రెస్‌పార్టీలో అందరికీ సమన్యాయం

పిఎసిఎస్ చైర్మెన్ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ.జనవరి3ప్రభాతవార్త. కాంగ్రెస్‌పార్టీలో పనిచేసె కార్యకర్తలందరికి సముచిత న్యాయంజరుగుతుందని పర్గిఎమ్మెల్యే తమన్నగారి రాంమోహన్‌రెడ్డి అన్నారు.శుక్రవారంనాడు దోమప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆవరణలో నూతన అధ్యక్షులు ఆగిర్యాల యాదవరెడ్డిప్రమాణస్వీకార కార్యక్రమములో ముఖ్య ´డఅతిదిగా హజరయ్యారు.ఈసందర్భముగాఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో ఎవ్వరిని తక్కువ చూడకుండా ఉంటానని,పార్టీకోసం పనిచేసినవ¬రినిపార్టీ గుర్తించి ఆదరిస్తానని హామి ఇచ్చారు.బొంపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యములో నిర్మాణంచేసిన గోదాంను త్వరలో ప్రారంబోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు.దోమ పిఎసిఎస్‌చైర్మెన్‌గా నూతనంగాఎన్నికైన యాదవరెడ్డి జిలా డైరెక్టర్‌గా ప్రపోజల్ చేయన్నుట్లు తెలిపారు.వికారాబాద్‌జిల్లాలో 1000 కోట్లు, పరిగినియోజక వర్గంలో 300 కోట్లు,దోమ మండలమునకు5.60 కోట్లు రైతులకు రుణమాఫీ జరిగిందని అన్నారు.రైతుభరోసా పథకంకు ఎన్ని ఎకరాలురైతులుసాగుచేసిన అన్ని ఎకరాలకు డబ్బులు అందుతాయని భూమిలేని నిరుపేదలకు12 వేలు అందించడము జరుగుతుందని తెలిపారు.రేషన్‌కార్డు ఉన్నవారికి కొత్తడిజిటల్ రేషన్‌కార్డులు అందంచడము జరుగుతుందనిదీనివల్ల అన్నిరకాలుగా ఉపయోగ పడుతుందని అన్నారు. మహిళలకు ఉచితబస్సు,200యూనిట్‌ల కరెంట్,500 లకు గ్యాస్ పథకంకు ఎంతోఆదరణ పొందుతుందని అన్నారు.పర్గి నియోజకవర్గానికి సాగునీరు తెచ్చెందుకు తనలక్ష్యం అని ఈ విషయంలో ముఖ్యమంత్రి, సాగునీటిపారుదలశాఖ,మంత్రులతో చర్చించడము జరిగిందని లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నుండి వచ్చె కాలువను తన పేరును చిరస్తాయిగా ఉండెందుకు కృషి చేస్తానని

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

హామిఇచ్చారు.మార్కెట్‌కమిటిచైర్మెన్ పరుశాంరెడ్డి,దోమ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, నార్మాక్స్ డైరెక్టర్‌నందర్‌రెడ్డి, పిఎసిఎస్ ఉపాధ్యక్షులుశేఖర్, బంగ్ల యాదయ్యగౌడ్, డైరెక్టర్‌లుగుండాల్ ప్రబాకర్‌రెడ్డి, జాకటి వెంకటయ్య,వార్లబాస్కర్,మల్లేశం,శ్రీనివాస్‌రెడ్డి, మాజి సర్పంచులు బాస్పల్లి అనంతయ్య, నాయకులు రాఘవేందర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, శాంత్‌కుమార్,అయినాపూర్ జాఫర్,సిఇవో యాదగిరి,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో శుక్రవారం శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. కానుకుర్తి సురేశ్ నివాసంలో గురుస్వాములు ఆముద శ్రీనివాస్, మాచర్ల పాండుల ఆధ్వర్యంలో కోటారి గాజుల సంతోష్ గురుస్వామి పర్యవేక్షణలో అయ్యప్పస్వామి పూజల నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతం, వివిధ రకాలు పుష్పాలతో సురేశ్ స్వామికి అభిషేకం చేశారు. స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణల మధ్య పదునెట్టాంబడిపై కర్పూర హరతులను వెలిగించారు. అయ్యప్పస్వామి గీతాలతో పరిసరాలు మారి మోగిపోయాయి. అన ంతరం అయ్యప్పమాలధారులకు అల్పాహారం, తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ షురూ

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. శుక్రవారం ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు అధ్యక్షతన అధ్యక్ష ఎన్నిక కోసం ఎన్నికల అధికారి-జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి కూరపాటి విజయ్‌కుమార్ పర్యవేక్షణలో అభ్యర్థుల నుంచి అభ్యర్థన పత్రాలను స్వీకరించారు. వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు అధ్యక్ష పదవి కోసం తమ అభ్యర్థలన పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. రాచకట్ల శ్రీశైల ం, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, ఎర్రోళ్ల కుమారస్వామి, ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌లు పత్రాలను అందజేశారు. పార్టీ ఎన్నికల నియమావళీ ప్రకారం, అధిష్టానం ఆదేశాల మేరకు అభ్యర్థులు నడచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, ఎదుగని శ్రీరాములు, నగేశ్, ఉదయ్, మల్లేశ్, సత్యనారాయణ, సందీప్, సాయి, నాగరాజు, చిరంజీవి, వెంకట్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెట్రోరైలు ఏర్పాటు చేయాలని వినతి

వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: ఉప్పల్‌రింగ్ రోడ్డు నుంచి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వరకు మెట్రోరైలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదన చేయాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్‌లోని కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్రోరైలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, జిల్లా మత్స్య శాఖ డైరక్టర్ మెడబోయిన వెంకటేశ్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులుయాదవ్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహీముద్దిన్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఎంఎ.ఫారూఖ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోతుపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రఫీయుద్దిన్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, నాయకులు కె.నర్సింగ్‌రావు, బొక్క సత్తిరెడ్డి, మహబూబ్, కడుపొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శనివారం నిర్వహణ పనుల కారణంగా కరెంట్ సరఫరాకు అంతరాయ ం కల్గుతుందని ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలో ఘట్‌కేసర్ బుగ్గానగర్, అంబేద్కర్‌నగర్, పద్మారెడ్డి గార్డెన్ కమాన్ ప్రాంతాల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

గురుకుల్‌లో ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు కృషి

ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త: గురుకుల్ మైదానంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయి ంచేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో శుక్రవారం ఆమె వాకర్స్ మాట్లాడి అవసరమైన సదుపాయాలపై చర్చించారు. గురుకుల్‌లో వాకర్స్ ఎక్కువగా వస్తున్నారని వారు శరీర ధారుడ్యం పెంచుకునేందుకు జిమ్ ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మున్సిపల్ నుంచి రూ.12 లక్షల రుపాయల నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే వ్యాయామం చేసుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని ఆమె తెలిపారు. మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంగు శ్రీనివాస్‌రావు, గోదా సురేశ్‌యాదవ్, ఈశ్వర్, శ్వేతారెడ్డి, బిందు నవీన్, శంకర్, బాలకృష్ణ, సురేశ్‌యాదవ్, వీరేందర్, నాగరాజు, విజయ్, రవికాంత్, రాజు, హరిమోహన్‌రెడ్డి, గణేశ్, బాబ్లు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పున: నిర్మాణానికి రూ.90 వేలు విరాళం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 03) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో గల పురాతన శివాలయం పున:నిర్మాణానికి గాను భారత రాష్ట్ర సమితి షాద్‌నగర్ పట్టణ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ రూ.90 వేలు విరాళం ప్రకటించినట్లు గ్రామస్థులు ప్రకటనలో తెలిపారు.

ఇజ్తిమా గాహ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, జనవరి 03, ప్రభాతవార్త: శంకర్‌పల్లి పట్టణ పరిధి అతిథి గ్రౌండ్ లో శని, ఆది వారాల్లో జరిగే ఇజ్తిమా గాహ్ కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్ ఉన్నారు.

తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

బొంరాస్‌పేట్,జనవరి3,ప్రభాతవార్త ః తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవతసరం క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి,మండల విద్యాధికారి హరిలాల్,అధ్యక్షులు గోపాల్ అవిష్కరించారు.ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యలు,పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలో విద్యావాలంటీర్లను ఏర్పాటు చేయడంతోపాటు అనేక సమస్యలను ఉపాధ్యాయులు అయనకు వివరించారు.ఆ మస్యలను పరికరించి విద్యాభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాంచంద్రరెడ్డి, మల్లేషం,పిఆర్‌టీయూ అనిల్‌కుమార్,త

తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వెంకమ్మ గూడ గ్రామస్తులు

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

కాపాడాలని ఎమ్మార్వోకు వినతి

నందిగామ జనవరి 3 ప్రభాతవార్త నందిగామ మండలం వెంకమ్మ గూడలో సర్వేనెంబర్ 37లో గల ప్రభుత్వ భూమి అన్యక్రాంత మవుతున్నందున సర్వే నిర్వహించి స్థలాన్ని రక్షించాలని శుక్రవారం వెంకమ్మగూడ గ్రామస్తులు తహసిల్దార్ రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. సర్వే అనంతరం ఈ స్థలాన్ని గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కేటాయింఛాలాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, వెంకమ్మగూడ గ్రామానికి చెందిన బుయ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణు, సాలయ్య, వడ్డే శీను తదితర గ్రామస్తులు ఉన్నారు.

వెల్జాల్‌ను నూతన మండలం చేయాలి

ఎంపి మల్లు రవిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని వారి స్వ గృహం లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేసిన తదనంతరం వెల్జాల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయలని మరియు గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు, ఎం.ఏ. అజీజ్, ఏ.వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

డోకూరి ప్రభాకర్‌రెడ్డికి పరామర్శ

తలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త డోకూరి ప్రభాకర్ రెడ్డి ని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు డోకూరి నరేందర్ రెడ్డి ఇటీవల చనిపోవడంతో శుక్రవారం భారాస సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. అయన వెంట బోసు వెంకటయ్య, లింగంగౌడ్, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

కొడంగల్ రూరల్ జనవరి 3 ప్రభాతవార్త : కొడంగల్ మండలంలో ఉడిమేశ్వరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేయటం జరిగింది సీఎం సహాయనిది డబ్బులు బీదవారికి ఉపయోగపడతాయాన్ని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కె శ్రీనివాస్ తెలిపారు, సీఎం సహాయనిది కింద చెక్కులు వచ్చిన వారు పి నరేందర్ రెడ్డి నంజర్ల నర్సిములు మరియు లక్ష్మి కి ఇచ్చినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుపట్టణ అధ్యక్షులు కె శ్రీనివాస్,ఎడిగి అంజీలప్ప, బీ లక్స మప్ప సయ్యద్ పాషా జె నరేందర్, సి సాయిలు, జి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

అత్తాపూర్ జనవరి3,ప్రభాతవార్త : అగ్రవర్ణ నిరంకుశ నిర్బంధములో కూడా వెలివాడ పేదలకు విద్యను బోధించిన మన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సావిత్రి భాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సావిత్రి భాయి పూలే సేవలు మారవలేనివని యువత సావిత్రి భాయిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కారిక్రమము అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, పంబాల రాజు,సలహాధారు డా"శ్రీరాములు,బిసి నాయకులు కోలమీది యాదయ్య, నయీమ్, బిక్షపతి,మల్లికార్జున్, శ్రీనివాస్ యాదవ్,రాదా కృష్ణ,దళిత నాయకులు వీర్లపల్లి నవీన్, క్రాంతికుమార్,మల్లేష్,బర్ల సుమన్, కె.గౌతమ్, పత్యార నర్సింహా, సంతోష్,కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చేర్యాల, జనవరి 3,ప్రభాతవార్త : ప్రభుత్వ రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న ఇద్దరు రేషన్ డీలర్లపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టణంలోని ఇద్దరు రేషన్ డీలర్లు పడకంటి ఉమాపతి,దేవయ్యలు ఇద్దరు అక్రమంగా 5క్వింటళ్ళ రేషన్ బియ్యాన్ని ఓ ఇంట్లో నిల్వ ఉంచారని సిద్దిపేట టాస్క్ ఫోర్స్,చేర్యాల పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైన చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తలకొండపల్లిలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

కొందుర్గు చౌరస్తాలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న నాయకులు

కొడంగల్ రూరల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

కేశంపేటలో సావిత్రిబాయి పూలేకు నివాళ్లర్పిస్తున్న నాయకులు

సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేరుద్దాం

తలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త తలకొండపల్లిలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని,మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు జి.సుధాకర్ మాదిగ,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురా ములు, డేవిడ్, మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షులు దరువుల శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కృష్ణ మాదిగ, కుమార్, పోతుగంటి గణేష్,మల్లేష్,తూర్పు శీను, మీసాల మహేష్,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్ జనవరి 3 ప్రభాతవార్త : సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు. కొడంగల్ అంబేద్కర్ కూడలిలో సవత్రి బాయి పులె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకరుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,యూవజన కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ లీ కృష్ణంరాజు, సిపిఎం సిఐటియు నాయకులు బుస చంద్రయ్య, బిసి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి ,మైనార్టీ నాయకులు మైముద్ కస్తూరి పల్లి ,రేగడి మైలారం శ్రీను, బేడ బుడగ జంగం నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నవీన ఆదర్శ హైస్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. అలాగే విద్యార్థుల కు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అలాగే సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర గురించి

విద్యార్థులకు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకట య్య ,ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేం ద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, సన, అత్తిక్, సం తోష్ , తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు చౌరస్తాలో..

కొందుర్గు జనవరి 3 ప్రభాతవార్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలనుమండలంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నాడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా సావిత్రిబాయి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము శుక్రవారం నాడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి చిత్రపటాని ఏర్పాటు చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఇంకా యువజన సంఘాలు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని హక్కుల సాధన కోసం మహిళ లు పోరాటం చెయ్యాలని పలువురు కోరారు. విద్యార్థినిలు సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగా లు సంపాదించాలని సూచించారు.

కేశంపేటలో..

కేశంపేట జనవరి 3 ప్రభాతవార్త కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సావిత్రి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహించారు, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. పార్టీ మండల అధ్యక్షుడు వీరేశం మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం చదువుల కోసం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అనునిత్యం అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత మహిళా శివాంగి మహిళా ఉపాధ్యాయురాలు మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీవో కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు ఎన్నం శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, దిద్దెల లక్ష్మయ్య, తుమ్మల గోపాల్, కోడూరు రాములు, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, అనసూయమ్మ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పిఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

దుద్యాల్,జనవరి 03, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో పీఆర్టీయూ టీఎస్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పిఆర్టియు మండల అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. పేద పిల్లలు మన పాఠశాలకు వస్తారని వాళ్ళందరికీ మంచి, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె మహిళా విద్యకు చేసిన కృషిని కొనియాడారు. దుద్యాల్ మండల ఎంఈఓ విజయరామారావు మాట్లాడుతూ, ఏ సంఘమైన పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మంచి విద్యను అందించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల ఉపాధ్యాయినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సావిత్రిబాయి పూలే పీడిత, నిరుపేద బాలికల విద్యకు కృషిచేస్తు తన జీవిత కాలంలో 52 పాఠశాలలను స్థాపించి పేద విద్యార్థులకు హాస్టల్ లను స్థాపించి విద్య కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కే. వెంకటయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లు చందర్, ప్రవీణ్, వి.నిరంజన్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ సభ్యులు వేణుగోపాల్, సంపత్ కుమార్, పి.పారిజాత, బి.స్వాతి, మాధవి, సాలీ భాయి, కడమంచి వెంకటేష్, రవి, రాఘవేందర్ రెడ్డి, స్వామి, ఉమా మహేష్, రవి నాయక్, ముకుంద రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

ఇరుముడి పూజలో పాల్గొన్న ఎమ్మె సత్యనారాయణ

కొత్తూర్, జనవరి 3, ప్రభాతవార్త : అయ్యప్ప స్వామి ఇరుముడి పూజలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొన్నారు. కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిదానంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు ఇరుముడి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈపూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని అయ్యప్ప స్వామి సన్నిదానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....అయ్యప్ప మాల ధరించి 41రోజుల పాటు చలికి ఎదురోడ్డి కఠినమైన దీక్ష చేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకుని భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. శబరిమల అయ్యప్ప స్వామి సన్నిదికి చేరుకుంటున్న అయ్యప్ప స్వాములు క్షేమంగా తిరిగి తమ ఇళ్లకు చేరుకోవాలన్నారు.

కొత్తూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొత్తూర్, జనవరి 3, ప్రభాతవార్త : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం కొత్తూర్ మున్సిపల్ పరిధిలో ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్ సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ....బీసీలు, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో సమగ్ర సర్వే పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ వారికి మద్దతు ఇచ్చిందన్నారు. మహిళల సామాజిక, విద్యా అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చూపించిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరు మహిళా హక్కుల ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటూ, సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింతసాయి తేజశ్వర్, ఆశోక్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శంకర్

సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 3 : సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్న ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ప్రజా సంఘాల నేతలు, జర్నలిస్టులు, బీసీ సంఘం నేతలు సావిత్రి బాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని, సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్య పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, నాయకులు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బాల్‌రాజ్ గౌడ్, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మోహన్, జాంగారి రవి, ఖదీప్, తుపాకుల శేఖర్, బాదేపల్లి సిద్దార్థ, దిలీప్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బుడ్డ నర్సింలు, ముబారక్, శ్రీహరి గౌడ్, శేఖర్, అశోక్, సుక్యా నాయక్, సక్రు నాయక్, శ్రీనివాస్, మార్గం రాజేష్, వంశీ, బూర్గుల శ్రీనివాస్ రెడ్డి, చిన్న, వాసు, జేఏసీ నేతలు జనార్థన్, మన్నారం నర్సింలు, పౌరహక్కుల నేతలు తిరుమలయ్య, రవికుమార్, రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నక్క బాల్‌రాజ్, రాము, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నివాళులు

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి స్థానిక జర్నలిస్టులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఎం.డి.ఖాజాపాష (కేపీ), మెయిన్ స్ట్రీమ్ మీడియా అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ గౌడ్, సీనియర్ పాత్రికేయులు కస్తూరి రంగనాథ్, రాఘవేందర్ గౌడ్, బాల రాజేష్, లక్కాకుల రమేష్ కుమార్, దన్నారం రమేష్, రాకేష్, అలుగొండ శ్రీనివాస్, నరసింహ్మారెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 3 : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా 2025 డైరీలతో పాటు వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను ఎమ్మెల్యేకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో శతాబ్ది టౌన్‌షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి, గురు రాఘవేంద్ర జనరల్ స్టోర్ యజమాని రవికుమార్, పలువురు ప్రముఖులు ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఉన్నారు.

కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసిన టిఎన్‌జివో నేతలు

సంగారెడ్డి బ్యూరో, జనవరి 3 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు కలెక్టర్ రాహుల్ రాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి తోడ్పాటును ఇస్తూ రాష్ట్రంలో మెదక్ జిల్లా అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యండి. ఫజాలుద్దీన్, కోటి రఘునాథరావు, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు కే. శేషాచారి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు సచివాలయంకు వెళ్లి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన దృశ్యం

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వలందాసు మురళీగౌడ్, ఓబిసి సెల్ అధ్యక్షులు పెండెం లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.హరికృష్ణ, నాయకులు జగదీశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా సిఎం రేవంత్‌రెడ్డిని వారు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు

మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి,పాల్గొన్న తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 3, ప్రభాతవార్త

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించటం జరిగిందని, దీనిలో భాగంగ మహిళా ఉపాధ్యాయులను సన్మానించి అభినందించినట్లు మేడ్చల్ జిల్లా విద్యా శాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగ డిఇఓ విజయకుమారి పలు పాఠశాలలను సందర్శించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మహిళా ఉపాధ్యాయులు అందరు పలువురు ఉపాధ్యాయులచేత, విద్యార్థుల చేత సన్మానాలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయులను గుర్తింపజేసే విధంగ ప్రముఖ సావిత్రిబాయి పూలే జయంతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటం పట్ల మహిళా ఉపాధ్యాయులు అందరు హర్షం వ్యక్తం చేశారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొమురవెల్లి, జనవరి 3, ప్రభాతవార్త : మండలపరిధిలోని మర్రిముచ్యాల గ్రామంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. మర్రిముచ్యాలకు చెందిన బాలనర్సయ్య ఆటో నడపుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. కుటుంబ పోషణకు డబ్బులు సరిపోకపోవడంతో భార్యభర్తల మధ్య గొడవ జరగడంతో బాలనర్సయ్య జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు వివరించారు.

పురుగుల మందు తాగి మహిళ...

మండల పరిధిలోని గురువన్

అభివృద్ధి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ఆదిభట్ల జనవరి 3 ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపాలిటీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి గారు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు లొ 29 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండర్ డ్రైనేజీ పనులు, 5వ వార్డు కొంగర కలాన్ లొ 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాబోయే ఎండాకాలంలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలొ కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం, పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నాయకులు అమరేందర్ గౌడ్,గజ్జల బాబు,నరసింహ, వెంకటయ్య, అధికారులు ఏఈ శ్రావణ్ కుమార్, మేనేజర్ రమేష్, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు

డైరీ అందజేస్తున్న సఖి సెంటర్ ఇన్చార్జ్ సుమలత, ఆనంద్ గౌడ

ధారూరు,జనవరి 03, ప్రభాతవార్త: మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరం అని, దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సఖి సెంటర్ ఇన్చార్జ్ సుమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో మానవ అక్రమ రవాణా నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, మ ుషులను అపహరించి వేర్వేరు ప్రాంతాల్లో విక్రయించడం నేరమని, మానవ అక్రమ రవాణాను అరికట్టడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడే వారిపై తీసుకునే చర్యలపై వివరించారు. ఎవరైనా తెలియని వారు వాహనాలపై ఎక్కించుకుంటే ఎక్కరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, హెడ్ కానిస్టేబుల్ అలీముద్దీన్, ఆనంద్ గౌడ్, రవీందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జీవన ప్రమాణాలపై అవగాహన సదస్సు

విద్యార్థులనుకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

షాబాద్, జనవరి 03, ప్రభాతవార్త: పడాల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వెల్ స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు ఆరోగ్య జీవన ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వ్యక్తిగతంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే అనుకున్నా లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరిన వారి జీవితాలను విద్యార్థులు తమ జీవితానికి అన్వయించు కోవాలని తెలియజేశారు.అదేవిధంగా బాలికలఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు యామిని మాట్లాడుతూ.. విద్యార్థులకు చక్కటి కార్యక్రమం అని విద్యార్థులకు ఉపయోగకరమన్నారు. అవగాహన సదస్సులో 6వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు రెండు స్కూళ్ళలో కలిపి సుమారు 180 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు సురేఖ, మేనేజర్ పవన్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, కెరీర్ గైడెన్స్ ట్రైనర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల విద్యాధికారి చంద్రప్ప

చౌదరిగూడలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

దుద్యాల్‌లో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళుర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళ్ల దృశ్యం

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

దుద్యాల్,జనవరి03, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జన్మదినవేడుకలుఎంతఱ. విజయ రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మాత సావిత్రిబాయి పూలే అనేక అవమానాలను భరిస్తూ జ్యోతిబాపూలే సహకారంతో విద్యను అభ్యసించి, ఆమె భర్త అయిన జ్యోతిబాపూలే స్థాపించిన పాఠశాలలో మొదటి మహిళా పంతులమ్మగా చేరి పీడిత, తాడిత జనాలకు, బడుగు బలహీన వర్గాల పిల్లలందరిని చేరదీసి ఉచితంగా భోజనం అందిస్తూ వారికి విద్యబ్యాసాలను బోధిస్తూ ఆనాడు ఆమె ఎదుర్కొన్న అవమానాలను సమాజం తన పట్ల చూపిస్తున్న వివక్షతను లెక్కచేయకుండా భర్త జ్యోతిబాపూలే సహకారంతో త ు అనుకున్న లక్ష్యాన్ని విద్య ద్వారా ప్రజలను చైతన్య పరిచి వారు ఎదుర్కొనే అనేక దుర్భర స్థితుల నుండి బయట పడేటట్టుగా చేసినటువంటి గొప్ప ఆదర్శమూర్తి మన సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.రవీందర్ గౌడ్, మల్లప్ప, సుధాకర్ రావు, శ్రీనివాస్, ముకుందరెడ్డి, రమేష్,వహీద్, రాములు, రవినాయక్, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో..

కోట్‌పల్లి,జనవరి 03,ప్రభాతవార్త; మహిళల విద్యకోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని వనరుల కేంద్రం ముందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల నిర్వహించి అమె చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు.అనంతరం మహిళ ఉపాధ్యాయులు, ఉమాదేవి, లత,ఫాతిమాబేగం,యస్మీన్‌బేగం,జ్యోతి,మానస లను సన్మానించారు.

చివరి క్షణం వరకు నమ్మిన సిద్దాంతాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఈకార్యక్రమంలోబిచ్చిరెడ్డి,మోహన్,వెంకట్‌నర్సింహారెడ్డి,రాంరెడ్డి, తిరుమలయ్య,మల్లేశం,లక్ష్మణ్, అంజయ్య, యాదవరెడ్డి, శివప్రసాద్, వెంకటేష్, నవీన్‌కుమార్, ఏల్లేష్, పాల్గొన్నారు,

బంట్వారంమండల పరిధిలోని సల్బత్తాపూర్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిసందర్భంగాఆమెచిత్రపటానికి మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యా యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

నవాబుపేటలో

నవాబుపేట జనవరి 3,ప్రభాతవార్త: మహిళాలోకానికీ చిరుదివ్వెగా చదువు వెలుగులనుప్రసరింపజేసినమహాసాధ్వీసావిత్రిబాయిపూలే సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాలల్లో,మండల కేంద్రలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రప టానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నారేగూడ పాఠశాల ప్రదానోపాధ్యాయులు మంజుల, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు విఠలయ్య, రవి, మహేశ్‌నాయక్, పుష్పలత, బంధమ్మ, పద్మ, నాగరాణి, నవాబుపేటలో మధుముదిరాజ్,ఎమ్మార్పీఎస్ జిల్లా, మండలనాయకులు రవికుమార్‌మాదిగ, కృష్ణమాదిగా, రాంచంద్రయ్య మాదిగ, సుధాకర్‌మాదిగ, నర్సింలు మాదిగ పాల్గొన్నారు.

వరిగిలో..

వరిగి జనవరి 3 ప్రభాతవార్త : పరిగి నియోజకవర్గంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు.. పట్టణంలోని సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... పలువురు మాట్లాడుతూ...దేశంలో ఉన్న మహిళలకు, బహుజనులకు విద్య అవసరాన్ని తెలియజేసి, బడుగుబలహీన వర్గాలకు, కులామతాలకు అతీతంగా సమాన విద్య ఉండాలని ఆనాడే విద్యని అందించిన జ్యోతి సావిత్రి బాయి పూలే దంపతులకృషి మరువలేనిదన్నారు..ఈ కార్యక్రమంలో మాతృభూమి అభివృధి సేవా సంస్థ చైర్మన్ గట్యా నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య, ఎల్.హెచ్పిఎస్ రాష్ట్రకార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్,రాజన్న, సాలెటి వెంకట్, శంకర్, రవీందర్ నాయక్, పెద్ది రాజు, ఇలియాష్, బాబ్యానాయక్, రమేష్ ముదిరాజ్, చామంతి బాయి, బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్,జనవరి 03,ప్రభాతవార్త: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారంరోజు సావిత్రిబాయి పూలే జయంతివేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...సావిత్రిబాయిపూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలని,దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య అందించాలనే ఉద్దేశ్యంతో చదువు చెప్పిందని,భారతదేశంలో అప్పట్లో మహిళలపై జరుగుతున్న దాడులకు అంటరానితనము,బాల్య వివాహాలు,18వ శతబ్దంలో మహిళలు చదవడం,రాయడం లేకుండా ఇంటికి మాత్రమే పరిమితమై ఉండేవాళ్ళని,పురుషుల ఆధిపత్యంలోనే మహిళలు ఉండేవాళ్ళని అలాంటి మహిళలకు చదువు చెప్పి వాళ్లను విజ్ఞాననవంతులుగా చేశారన్నారు.ఈకార్యక్రమంలోకడా పత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీమండలనాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి, జనవరి 03, ప్రభాతవార్త: స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో సావిత్రి బాయి పులే జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే అని మండల అధ్యక్షులు జంగమయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, మల్లయ్య గౌడ్, నాయకులు కౌసల్య, భీముడు, నరసింహ మూర్తి, భాగ్యలక్ష్మి, బుచ్చమ్మ, విజయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, పేర్కొన్నారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట్,జనవరి3,ప్రభాతవార్త ః భారతదేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,ప్రజాసంఘాల అధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువ పూలదండలతో సన్మానించి ఘనంగానిర్వహించారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, కాంగ్రేస్‌పార్టీనాయకులు అంజిల్‌రెడ్డి, అధ్యక్షులునర్సి ములుగౌడ్,ప్రధానకార్యదర్శి రాంచంద్రరెడ్డి, మల్లేషం, విద్యాధికారి హరిలాల్,ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపా ధ్యాయులు అనిల్‌కుమార్,వెంకటేష్, మల్లయ్య, చంద్రశేఖర్, సర్దార్,కిషన్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 03 : అనాదిగా మహిళలు అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న వేళ ఆనాడు భర్త చనిపోతే సతీ సహగమనం లాంటి రోజులున్న తరుణంలో మహిళలను స్వశక్తితో చదువుకునే విధంగా స్వేచ్ఛను ప్రసాదించే ప్రయత్నం చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని షాద్‌నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు నందానం అశోక్ యాదవ్ అన్నారు. శుక్రవారం 3వ వార్డులోని చటాన్‌పల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమానికి నందారం అశోక్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు ఆనాడు సావిత్రిబాయి పూలే విద్యాపరంగా ఎన్నో సేవలు చేశారని, ఆమె సేవలను కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, విద్యా ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పాలని అశోక్ యాదవ్ కోరారు. గతంలో పాఠశాల విద్యార్థులకు దుస్తులు, టయ్, బెల్టులు అందజేసిన నందారం అశోక్ యాదవ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 03 : మహాత్మా సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎ.సులోచన కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు బస్వం, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడుచౌదరిగూడలో..

జిల్లెడుచౌదరిగూడ, జనవరి 03,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం, చౌదరిగూడ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మళలు వేసి నివాళులర్పించారు. అలాగె మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాళలతో సన్మాణించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లక్ష్మీసుధ నర్సింహులు, పంచాయితీ కార్యదర్శి ఫషి, అంగన్‌వాడి కార్యకర్త ఊర్మిళ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిబ్‌గారి నవీన్‌గౌడ్, వెంకటేష్, మోహన్, సుమంత్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

మండల కేంద్రంలో ఎస్సీ వసతిగృహంలో నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్ విగ్రహం దిమ్మె కూల్చివేతపై నిరసనల వెల్లువ

నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్

తలకొండపల్లి :జనవరి3: ప్రభాతవార్తతలకొండపల్లి మండల కేంద్రంలోని దొంగరోడు చౌరస్తాలో నూతనంగా అంబేద్కర్ విగ్రహం నిర్మాణం చేపట్టడానికి నిర్మించిన దిమ్మెను కూల్చి వేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నాడు అఖిలపక్ష రాజకీయ పార్టీలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పు పేరిట ఆర్ అండ్ బి అధికారులు విగ్రహాన్ని తీసివేసి నడి రోడ్డుపై ఉంచారు. దీంతో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ఆధ్వర్యం లో చర్చించుకుని దొంగరోడు సమీపంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు దిమ్మెను నిర్మించారు. ఈ దిమ్మెను గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహం కోసం నిర్మించిన దిమ్మె ను ధ్వంసం చేయడంతో , దిమ్మెను పూర్తిగ తొలగించి అవమానపరిచారని ఈ సందర్భంగా పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ చర్యలకు పాల్పడ్డ వారిపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకొని ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ రచయిత, ఎన్నో సంస్కరణలకు మూలకారకుడుగా నిలిచాడన్నారు. కొంతమంది అంబేద్కర్ను అవమానపరిచే విధంగా విగ్రహాలను ధ్వంసం చేయడం, అవమానపరిచే విధంగా చర్యలు చేపడుతున్నారని ఇలా చేయడం జాతికే అవమానకరమని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. ఎంతోమంది దళిత, బలహీన వర్గాల వారికి, ఉద్యోగాలతో పాటు రాజకీయ, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు కృషి చేశాడని, తన జీవితం మొత్తం పేద ప్రజలకు అంకితమయ్యే విధంగా పనిచేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కిందిస్థాయి ఉద్యోగాల నుంచి పై స్థాయి కలెక్టర్ స్థాయి వరకు, రాజకీయరంగాల్లోవార్డుమెంబర్ మొదలుకొని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయి వరకు పదవులు పొందేందుకు ఎంతోమంది దళిత బహుజనులకు ఆరాధ్య దైవంగా నిలిచాడని అలాంటి మహనీయుని విగ్రహం నిర్మాణం చేపడుతుంటే ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టి, మళ్లీ ఇదే స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు కృషిచేసి తమ సానుభూతి తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆమనగల్ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు జి సుధాకర్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాల లలిత జోతయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ సర్పంచులు రఘుపతి, జోలం జయమ్మ వెంకటయ్య, దాసరి కిష్టమ్మ, కె 0చ హైమావతి రమేష్, మాజీ ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు జోగురమేష్, మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిడ్, కాకి కృష్ణ, తుమ్మ నరసింహ, చెన్నకేశవులు,బురిగళ్ళనరసింహ, జోగ్ రామచంద్రయ్య, పోతుగంటి గణేష్, పెరుమాల సురేష్, కాలే నరసింహ, బిజెపి నాయకులు మహేష్, రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ, నాయకులు పోతుగంటి కుమార్, దళిత సంఘాల నాయకులు దరువుల శంకర్, అశ్వ యాదయ్య, కనుక వెంకటయ్య, మధు, పోతుగంటి యాదయ్య, జంగయ్య, సిపిఎం నాయకులు దుబ్బ చెన్నయ్య, కురుమయ్య, బి ఎస్.పి తాలూకా నాయకులు బాలు, యాదయ్య,నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం దిమ్మె కూల్చివేతకు నిరసనగా ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ఆస్పత్రిలో ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

వైద్యుల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి

మృతదేహంతో ఆసుపత్రి ముందు ఆందోళన

పరిగి జనవరి 3 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సాధన మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో ఓ మహిళకు గర్భసంచి ఆపరేషన్ చేసిన రెండో రోజే మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. దోమ మండలం గూడూరు గ్రామానికి చెందిన యాదమ్మ అనే మహిళ రెండు రోజుల క్రితం గర్భసంచి శస్త్ర చికిత్స కోసం సాధన ఆసుపత్రిలో చేరింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత ఆసుపత్రిలోనే ఉన్న యాదమ్మ, మరుసటి రోజే ఆసుపత్రిలో కాలుజారి కింద పడిన విషయం ఆసుపత్రి సిబ్బంది గోప్యంగా ఉంచారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుట్టు చప్పుడు కాకుండా ఆసుపత్రి అంబులెన్స్ లో వికారాబాద్ ఈషా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలుస్తుంది . యాదమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబంలో విషాదం నెలకొంది.. వాకింగ్ చేసే సమయంలో ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, వికారాబాద్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు ఈషా ఆసుపత్రి డాక్టర్లు దృవీకరించారని,వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే యాదమ్మ మృతి చెందిందని, మృతదేహంతో సాధన ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు... విషయం తెలుసుకున్న పరిగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

సాయినాథుని దర్శించుకున్న తోని మండల్

శంకర్ పల్లి, జనవరి 03, ప్రభాతవార్త: శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా ఆలయంలోగల సాయినాథున్ని కలకత్తాకు చెందిన తోని మండల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాయినాథునికిపూజలు నిర్వహించి మాట్లాడారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారి వెలుగొందుతున్నారని, కలకత్తా నుంచి ఇక్కడకు వచ్చి పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్ భవాని ప్రసాద్ ప్రముఖ వ్యాపారధారు శివశంకర్, చంద్రకుమార్‌పాల్గొన్నారు.

సాయి బాబాను దర్శించుకున్న తోనిమండల్

ఉత్సాహంగా ప్రీమియర్ లీగ్3

కడ్తాల్, జనవరి 3 ప్రభాత వార్త : మండల కేంద్రంలో ఎంతో అట్టహాసంగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్3 రెండో రోజు పోటీలలో భాగంగా శుక్రవారం పలుజట్లకు చెందిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పోటీలలో పాల్గొన్నారు.కడ్తాల్ గ్రామంలోని అన్ని జట్లు తమ టీం స్పాన్సర్లతో పాల్గొన్నారు.క్రీడలలో గెలుపోటలు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని టోర్నమెంట్ నిర్వాహకులు ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలిపారు.ఎంతో ఉత్సాహంగ జరుగుతున్న ఈ పోటీలు సంక్రాంతి పండుగను సంతరించుకున్నది.20 సంవత్సరాల క్రితం ఆడిన సీనియర్ క్రీడాకారులు పిప్పల్ల వెంకటేష్,గణేష్ గౌడ్,జగత్ రెడ్డి,పిప్పల్ల రాజు,మూడ రాజు, కందికంటి మల్లేష్ గౌడ్,కంటేకార్ శ్రీకాంత్ క్రీడా పోటీలలో పాల్గొని యువ క్రీడాకారులను ఎంతో ఉత్సాహపరిచారు. కడ్తాల్ ప్రీమియర్ లీగ్3 ఆర్గనైజర్ కందికంటి అనిల్ గౌడ్(సన్నీ) నిర్వాహకులు వరికుప్పలరాజు,దేవేందర్ గౌడ్,సంతోష్ కుమార్, మూడ రవి,వరికుప్పల మల్లేష్,క్యామ రాజేష్,గండికోట శ్రీను,ఉపేందర్, కేశనిమహేష్,శివ గౌడ్,చేగురి మహేష్,భూపాల్ పాల్గొన్నారు.